క్లుప్తంగా

బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా శ్రీకాంత్



నల్లగొండ రూరల్: బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా మేళ్లదుప్పలపల్లి గ్రామానికి చెందిన నందిపాటి శ్రీకాంత్ నియమితులయ్యారు. ఈమేరకు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వంగూరి రాఖీ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ పార్టీలో యువ నాయకత్వాన్ని తయారు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

పురస్కార గ్రహీతకు సన్మానం



శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న పాఠకులు

చిట్యాల: గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు కృషి చేస్తున్న చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన అనుముల శ్రీనివాస్‌కు ఇటీవల శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ కీర్తి పురస్కారం అందజేసింది. ఈ సందర్భంగా గుండ్రాంపల్లి గ్రామంలోని గ్రంథాలయ కమిటీ సభ్యులు, పాఠకులు, గ్రామస్తులు మంగళవారం శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. గోపగోని శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గోలి అంజయ్య, వెల్లంకి లక్ష్మణాచారి, అంతటి శివలింగం, గరిషె నర్సింహ, మండలోజు శ్రీనివాసచారి, దోర్నాల శివ, నక్కెర్తి రాధాకృష్ణ పాల్గొన్నారు.

కొర్లపహాడ్‌లో ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న దైద రవీందర్

కేతేపల్లి: మండలంలోని కొర్లపహాడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ.యూసుఫ్‌జానీ ఆధ్వర్యంలో మంగళవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు దైద రవీందర్, మాజీ ఎంపీపీ గుత్త మంజుల మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ కుమ్మరి నాగయ్య, నాయకులు కోట పుల్లయ్య, ఎడ్ల ప్రవీణ్, చింతా ఆంద్రయ్య, ముత్తయ్య, నాజం అలీ, ఇబ్రహీం, సిద్దు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన

చిట్యాల: మండలంలోని ఏపూరు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం జిల్లా డీడబ్ల్యూఓ(డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్) సక్కుబాయి పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారుల వివరాల రికార్డులు, సర్వే ఫామ్స్‌ను ఆమె పరిశీలించారు. అనంతరం కేంద్రాలకు వస్తున్న చిన్నారుల ఎత్తు, బరువులను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ కవిత, డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ సతీష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పారిజాత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పీఓ, ఏపీఓలకు శిక్షణ



మాట్లాడుతున్న ఆర్డీఓ సుబ్రహ్మణ్యం

చండూరు: ఈవీఎంలపై పీఓ, ఏపీఓలు అవగాహన కలిగి ఉండాలని ఆర్డీఓ సుబ్రహ్మణ్యం అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా పీఓ, ఏపీఓలకు మంగళవారం స్థానిక డాన్‌బాస్కో కళాశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో ఆర్డీఓ పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల విధులపట్ల సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు దశరథ, డీటీ దీపక్, పీఓ, ఏపీఓలు పాల్గొన్నారు.

యోగా పోటీల్లో బంగారు పతకం



నాగేశ్వర్‌రావును సన్మానిస్తున్న యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు

నల్లగొండ టౌన్ : తమిళనాడులోని దిండిగల్‌లో నిర్వహించిన 4వ సీనియర్ నేషనల్ యోగాసన మెన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో తెలంగాణ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్లేయర్ గూడూరు నాగేశ్వరరావు పాల్గొని బంగారు పతకం సాధించాడు. గౌరీ నాయుడు 4 స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. యోగా పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను మంగళవారం టీవైఎస్ఏ స్టేట్ ప్రెసిడెంట్ జి. శ్రీధర్‌రావు, ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్, జాయింట్ సెక్రటరీలు రాంరెడ్డి, సతీష్, ఉపాధ్యక్షుడు రాంచందర్‌రావు, నల్లగొండ సెక్రటరీ రాయనబోయిన శ్రీను, సూర్యప్రకాష్, మేనేజర్ ఆదర్శ్‌రెడ్డి, కోచ్ నగేష్ చేతన్, వినోద్ తదితరులు సన్మానించారు.

ఏఎమ్మార్పీ నీరందక అవస్థలు



మంగళపల్లి శివారులో పైప్‌లైన్ ద్వారా తోటకు నీరందిస్తున్న రైతు



నీరు లేక ఎండిపోయిన నిమ్మ చెట్లు

- ఎండిపోతున్న తోటలు
- కాపాడుకునేందుకు నానా పాట్లు
- దిక్కు తోచని స్థితిలో రైతాంగం



ఈ ఫొటోలో కనిపిస్తోంది నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన కౌలు రైతు వారణాసి సైదులు. ఇతడు గ్రామానికి చెందిన ఓ రైతు వద్ద రెండున్నర ఎకరాల నిమ్మ తోటను కౌలుకు తీసుకున్నాడు. అందులో 150 నిమ్మ చెట్లు ఉన్నాయి. ఏఎమ్మార్పీ కాల్వలకు నీరు విడుదల కాక ఈ గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటి బోర్లు ఆగిఆగి పోస్తున్నాయి. మూడు బోర్లు ఉన్నా మూడు కలిపి ఇంచు నీళ్లు పోస్తలేవు. నీళ్ల కోసం ఐదు బోర్లు వేసినా చుక్క నీరు పడలేదు. నీళ్లు సరిపోక 150 చెట్లల్లో 30 చెట్లు పైనే ఎండిపోవడంతో నరికివేశారు. ఉన్న కొద్దిపాటి నీటితో రాత్రి పగలు చెట్లకు పారిస్తున్నామని సైదులు వాపోయారు. ఈపరిస్థితి ఇతనొక్కడిదే కాదు. నియోజకవర్గ వ్యాప్తంగా పండ్లతోటలు సాగు చేసిన రైతులు దుస్థితి.

నకిరేకల్ : వర్షాభావ పరిస్థితుల కారణంగా బోర్లు మొరాయించడంతో మెట్ట ప్రాంతాల్లో సాగవుతున్న తోటల పరిస్థితి అధ్వానంగా మారింది. ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో చెరువులు, కుంటలు ఎండిపోయి భూగర్భ జలాలు అడుగంటాయి. బోరు బావుల్లో నీళ్లు లేక పండ్ల తోటలు ఎండిపోతున్నాయి. నకిరేకల్ నియోజకవర్గంలో 6వేల హెక్టార్లలో నిమ్మ, 2 వేల హెక్టార్లలో బత్తాయిని రైతులు సాగు చేశారు. వేల రూపాయలు ఖర్చు చేసి బోర్లు వేసినప్పటికీ చుక్క నీరు రావడం లేదు. ఒక్కో రైతు రెండు నుంచి ఐదు బోర్ల వరకు వేసినా నీరు రాకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వీటిలో 25 శాతం మేర తోటలు ఎండుముఖం పడుతున్నాయి. మరోవైపు ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు (ఎస్ఎల్‌బీసీ) ప్రధాన కాల్వలోకి నీరు రాక వెలవెలబోతోంది. ఫలితంగా ఈ కాల్వ కింద ఉన్న గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో 136 కిలోమీటర్ల పొడవు ప్రవహించే ఏఎమ్మార్పీ ప్రధాన కాల్వకు నకిరేకల్ మండలం చివరిగా ఉంది. కాల్వల నుంచి నేరుగా పంట పొలాలకు నీరందకున్నా చెరువులు, కుంటలు నిండుతాయని, ఫలితంగా భూగర్భ జలాలు వృద్ధి చెంది బోరు బావుల్లో సమృద్ధిగా నీరు లభిస్తుందని గ్రామీణులు ఆశించారు. రెండేళ్లుగా ఏఎమ్మార్పీ కాల్వలకు నీరు అందిన దాఖలాలు లేవు. ఫలితంగా నకిరేకల్ నియోజకవర్గంలోని నకిరేకల్, కట్టంగూర్, కేతేపల్లి మండలాల్లో ఈ కాల్వ కింద వేసిన పండ్లతోటలు, వరి, ఇతర పంటలు ఎండిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువులు, కుంటలు నిండక మూగజీవాలు సైతం ఇబ్బందులు పడుతున్నాయి.

తగ్గిన భూగర్భ జలాలు

పానగల్లు ఉదయ సముద్రం నుంచి నకిరేకల్ మండలంలోని ఓగోడు నడిగూడెం వద్ద ఉన్న మూసీ రిజర్వాయర్‌లో ఏఎమ్మార్పీ కాల్వ కలుస్తుంది. ఈ కాల్వ చివరి ప్రాంతంగా ఉన్న నకిరేకల్ నియోజకవర్గంలోని నకిరేకల్, కట్టంగూర్, కేతేపల్లి మండలాల్లో మొత్తం 30వేల ఎకరాలకు సాగు నీరందించాల్సి ఉంది. డీ–40 నుంచి చివరి డిస్ట్రిబ్యూటరీ డీ–55వరకు మొత్తం 16 డిస్ట్రిబ్యూటరీల ద్వారా ఈ నియోజకవర్గానికి సాగు, తాగు నీరు అందించాలనే లక్ష్యంతో ఏఎమ్మార్పీ కాల్వ నిర్మించారు. కాల్వ పరిధిలోని చెరువులు, కుంటలను నింపడం ద్వారా భూగర్భ జలాలు పెరిగి బోర్లలో సమృద్ధిగా నీరుండి రైతులు పంట పొలాలు, తోటలు సాగుచేస్తున్నారు. పానగల్ ఉదయ సముద్రం నుంచి దిగువన ఉన్న ఏఎమ్మార్పీ కాల్వకు నీటిని విడుదల చేయాలి. అయితే ఇక్కడి నుంచి సకాలంలో నీటి విడుదల కాకపోవడంతో ఆయా గ్రామాల రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

ఎండుతున్న తోటలు

గడిచిన రెండేళ్లుగా ఏఎమ్మార్పీ కాల్వలకు నీరు విడుదల కాక వరి, పండ్ల తోటల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. నకిరేకల్ మండలంలోని చందంపల్లి, మంగళపల్లి, మర్రూరు, మోదినిగూడెం, తాటికల్, గోరెంకలపల్లి, నెల్లిబండ, కడపర్తి, నోముల, ఓగోడు, పాలెం గ్రామాల్లో ఏఎమ్మార్పీ నీటిని ఆధారంగా చేసుకుని ఈ సీజన్‌లో వరితో పాటు పండ్ల తోటలను కూడా రైతులు సాగు చేస్తున్నారు. గతంలో వారబంధీ విధానం ప్రకారం వారం వారం నీరందించేవారు. అయితే గడిచిన రెండేళ్లుగా కాలువలో నీరు రాకపోవడంతో సాగు చేసిన పంటలన్నీ ఎండిపోతున్నాయి.

కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



ఎమ్మెల్యే వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న చందంపల్లి నాయకులు

నకిరేకల్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. నకిరేకల్ మండలం చందంపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే వీరేశం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీలో కొత్త, పాత అనే తేడా లేకుండా అందరినీ కాపాడుకుంటామన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డి గెలుపు కోసం అందరూ సమష్టిగా పనిచేయాలన్నారు. పార్టీలో చేరినవారిలో వరికుప్పల వెంకటయ్య, రూపాని నర్సింహ, రవి, నాగరాజు, శ్రీకాంత్, రాంబాబు, శ్రీను, లక్ష్మణ్, సైదులు, జానీ, శంకర్, నరేష్, రమేష్‌తోపాటు మరో 50 మంది ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు నకిరేకంటి ఏసుపాదం, పన్నాల రాఘవరెడ్డి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పాటుపడాలి

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్



కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారం: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పార్టీకి చెందిన ప్రతిఒక్కరూ పాటుపడాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శాలిగౌరారం మండలంలోని వంగమర్తి, మనిమద్దె, జాలోనిగూడెం గ్రామాలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు 150 మంది మంగళవారం తిరుమలగిరి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మందుల సామేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేల్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, మాధారంకలాన్ ఎంపీటీసీ నోముల జనార్దన్, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి, పాదూరి శంకర్‌రెడ్డి, బండారు మల్లయ్య, తీర్వారి మల్లయ్య, కదారి అంజయ్య, బంటు బీరప్ప, షేక్ లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని ఆందోళన

చిట్యాల: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని కోరుతూ చిట్యాల వ్యవసాయ మార్కెట్ గేటు ఎదుట మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో చిట్యాల మండల సీపీఐ కార్యదర్శి అక్బర్, సీపీఐ పట్టణ కార్యదర్శి షరీఫ్, వ్యవసాయ సంఘం మండల అధ్యక్షుడు బొల్గూరి లింగయ్య, గుండాల సత్తయ్య, మేకల భిక్షం, కడకంచి రామలింగయ్య, బాల్‌రెడ్డి, రావుల చిన్నవెంకన్న, దామనూరి అంజయ్య, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

దాసి సుదర్శన్ మృతి తీరని లోటు



నల్లగొండ: సుదర్శన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పట్టణ ఫొటోగ్రాఫర్లు

రామగిరి(నల్లగొండ): ప్రముఖ చిత్రకారుడు రంగస్థల నటుడు పి.సుదర్శన్ అకాల మరణం రంగస్థల రంగానికి తీరని లోటు అని కోమలి కళాసమితి సభ్యులు అన్నారు. నల్లగొండలో మంగళవారం సుదర్శన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కోమలి కళా సమితి గౌరవ అధ్యక్షుడు పి.రఘుపతి, కార్యదర్శి ఎం.ఎల్.నరసింహారావు, ఉపాధ్యక్షుడు జి.ఎల్.కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.భాస్కర్, శీలం భద్రయ్య, జయప్రకాశ్, ఎం.శ్రీకాంత్, రఘు భరత్, విజయ్‌వర్మ, రవివర్మ, జగన్నాథ్‌కుమార్, జి.వీరయ్య, కె.విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

క్లాక్ టవర్ సెంటర్‌లో ..

నల్లగొండ: పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో అమరవీరుల స్తూపం వద్ద నల్లగొండ పట్టణ ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం దాసి సుదర్శన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు కంభంపాటి రవి మాట్లాడుతూ జాతీయ అవార్డు గ్రహీత, ఆధునిక చిత్రకారుడు సుదర్శన్ సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో దాసపత్రి జనార్దన్, నాగరాజు, సామల వెంకటేశ్వర్లు, సంగు రాంప్రసాద్, కోట శ్రీనివాస్, విజయ్, బెజ్జంకి రవి, సాయి, చైతన్య, రమేష్, రంజిత్‌రెడ్డి, యుగేందర్, గణేశ్ పాల్గొన్నారు.

దాసి సుదర్శన్‌కు నివాళి

చండూరు: ప్రముఖ చిత్రకారుడు, జాతీయ అవార్డు గ్రహీత పిట్టంపల్లి సుదర్శన్ మృతికి చండూరు మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు మద్దోజు సుధీర్ బాబు, రామగిరి మోహనాచారి, స్వర్ణకార సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ముప్పవరం వెంకటాచారి, మహేశ్వరం కోటి, మాజీ అధ్యక్షుడు కటకం రమేష్, చేపూరి రాము, వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ సంకోజు బ్రహ్మం, కార్యదర్శి సిద్ధి అమృతాచారి, మాజీ సర్పంచ్ రామగిరి సుభాష్, సోమబ్రహ్మం, సాయన్న, నెల్లూరు శ్రీను, మద్దోజు శత్రుఘ్నచారి, ఉపాధ్యాయులు రామగిరి శ్రీనివాస్, గన్నవరం రాము, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా దాసి సుదర్శన్ మృతికి చండూరు సాహితీ మేఖల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో సాహితీ మేఖల ప్రధాన నిర్వాహకులు మంచుకొండ చిన్న భిక్షమయ్య, మద్దోజు సుధీర్ బాబు, డాక్టర్ ఇడికుడ సచ్చిదానంద, డాక్టర్ నిర్మలానంద, డాక్టర్ చిదానంద తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్నకు ఘన నివాళి



చండూరులో సర్వాయి పాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మర్రిగూడ: పాపన్నగౌడ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

చండూరు: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని చండూర్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. చండూరు పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు భీమనపల్లి శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో పాపన్న విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వడ్డేపల్లి గోపాల్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మోగుదాల శేఖర్, దశరథ, పందుల వెంకన్న, సత్యం, చిన్నగాని వెంకన్న, నల్ల సత్యం, సరికొండ రమేష్, జనగాని కిరణ్, బొల్లెపల్లి శ్రీనివాస్, బెల్లకొండ శేఖర్, ఉమామహేశ్వరం, వీరమల్ల స్వామి, గురజ నాగరాజు, బోడ యాదయ్య, బిందు వెంకన్న పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో ..

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని చండూరులో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బొబ్బల మనోహర్‌రెడ్డి, సముద్రాల వెంకన్న, నకిరేకంటి లింగస్వామి గౌడ్, భూతరాజు శ్రీహరి, రావిరాల శ్రీను తడకమళ్ళ శ్రీధర్, గణేశ్, కొల్లూరు వెంకన్న, కటకం నరేష్, బొబ్బలి శివ, పుల్లయ్య, దూస గణేష్, చెరుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పలు సంఘాల నాయకులతోపాటు బీజేపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మర్రిగూడ మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, పందుల యాదయ్య, జమ్ముల వెంకటేశ్, కొంపల్లి నాగరాజు, సుంకరి మల్లేష్, పగడాల యాదయ్య, పంతంగి సుధాకర్, అబ్బనగోని రామకృష్ణ, నాగిళ్ల మారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

చిట్యాల: మున్సిపాలిటీలోని తొమ్మిదో వార్డులో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీబీ వ్యాధి ఏసీఎఫ్(యాక్టివ్ కేస్ ఫౌండింగ్) పరీక్షల శిబిరాన్ని వార్డు కౌన్సిలర్ బెల్లి సత్తయ్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యశిబిరాలను వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ప్రజలకు ఏసీఎఫ్ టెస్టులతోపాటు బీపీ, షుగర్, ఇతర పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సరళ, నాయకులు ఆగు అశోక్, చింతపల్లి భిక్షం, చింతకుంట్ల పన్ని తదితరులు పాల్గొన్నారు.

వట్టిమర్తిలో..

మండలంలోని వట్టిమర్తి గ్రామంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వయో వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో అరవై ఏళ్లు పైబడినవారికి బీపీ, షుగర్, నేత్ర పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో గోలి అమరేందర్ రెడ్డి, వైద్యులు ఏసీహెచ్ పుల్లారావు, ఆకుల శశిధర్, ఎన్వీ.రాములు, మారెడు శ్రీనివాస్‌రెడ్డి, సూరెడ్డి సరస్వతి, బుర్రి రవీందర్‌రెడ్డి, నర్రా మోహన్‌రెడ్డి, మేడి హరికృష్ణ, చింతపల్లి వెంకన్న, సద్దాం శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం

కట్టంగూర్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు పబ్బు వెంకటేశ్వర్లు అన్నారు. లాబార్థి సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని అయిటిపాముల గ్రామంలో బీజేపీ నాయకులతో కలిసి ఆయన ఇంటింటికీ తిరిగి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఎం కిసాన్, సోషల్ పెన్షన్, రూరల్ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్, ఉపాధి హామీ, సబ్సిడీపై ఎరువులు, ఉజ్వల గ్యాస్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నీలం శ్రీనివాస్, బెజవాడ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన పంచాంగం ఆవిష్కరణ

మర్రిగూడ: బ్రాహ్మణుల అభివృద్ధి కోసం ధార్మిక పరిషత్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుద్రవీణ బాలసుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం బ్రాహ్మణ సంఘం నాయకులు లోక వెంకటశర్మ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయి నూతన పంచాంగాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. విద్యాశక్తి పీఠం వ్యవస్థాపకుడు నారాయణచక్రవర్తి, రాష్ట్ర న్యాయ సలహాదారులు ఉప్పల అనిల్‌కుమార్, ఉప్పల అనంతగిరిశర్మ, చిరువెల్లి ప్రవీణ్‌శర్మ, మాడ పాపయ్యశర్మ, వేమవరపు వెంకటశర్మ, భాస్కర్ శర్మ, వంశీ, సాయిచంద్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

చిట్యాల: మండలంలోని వట్టిమర్తి, నేరడ, ఎలికట్టె గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ షణ్ముకాచారి, మానిటరింగ్ ఆఫీసర్ విజయకృష్ణ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలని సూచించారు. పీఏసీఎస్ సీఈఓ బ్రహ్మచారి, ఏఈఓలు మనీషా, రమేష్, వికాస్, పీఏసీఎస్ సెంటర్ ఇన్‌చార్జ్‌లు నాగరాజు, వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, నరేష్, సైదులు, పెంటయ్య, శ్రీశైలం, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

నల్లగొండ: పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో మంగళవారం యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్లు సీహెచ్ యాదయ్య, త్రిమూర్తి, శ్రీనివాస్‌రెడ్డి, నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి



మునుగోడులో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

మునుగోడు : ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని చండూర్ సీఐ వెంకటయ్య అన్నారు. మునుగోడు మండల కేంద్రంలో మంగళవారం పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చండూర్, మునుగోడు, గట్టుప్పల్ ఎస్ఐలు వెంకటేశ్వర్లు, సురేష్, వెంకట్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న హస్తకళా మేళా

నల్లగొండ పట్టణంలోని శివాజీనగర్ సెంటర్‌లో గల టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన శ్రీ ఉషోదయ చేనేత హస్తకళా మేళా ప్రజలను ఆకట్టుకుంటోంది. కొండపల్లి బొమ్మలు, చేనేత వస్త్రాలు, ఖాదీ ఉత్పత్తులు, బంజారా ఉత్పత్తులు, గృహోపకరాలు, బ్యాంగిల్స్ రాజస్థానీ ఉత్పత్తులు, గద్వాల పట్టు చీరలు, ఉడ్ క్రాఫ్ట్, మహిళల ఆభరణాలు ఈ ప్రదర్శనలో ఉంచారు. ఈ నెల 21 వరకు హస్తకళా మేళా నిర్వహించనున్నారు.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నల్లగొండ



శివాజీ నగర్‌లో చేనేత హస్తకళా మేళాలో ప్రదర్శనకు ఉంచిన కొండపల్లి బొమ్మలు



చెక్కతో తయారు చేసిన వస్తువులు



వివిధ రకాల అలంకరణ వస్తువులు



చీరలు కొనుగోలు చేస్తున్న మహిళలు



మహిళల అలంకరణ వస్తువులు